# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 107

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | మంగళవారం 01 అక్టోబర్ 2024 | పేజీలు 7


## భవానీ దీక్ష స్వీకరించిన సంజయ్





2




6

# గెలుపు గుర్రాలకై అన్వేషణ

**కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లో పోటాపోటీ**

**దూకుడు పెంచిన ఇండిపెండెంట్లు**

**మొదలైన గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు**

కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. మార్చి నెలాఖరుతో ఎమ్మెల్సీ పదవీకాలం ముగియనుండగా.. నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ సోమవారం నుంచి మొదలైంది. దీంతో ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఔత్సాహికులు ఇప్పటికే రంగంలోకి దిగి నాలుగు ఉమ్మడి జిల్లాల్లో తమ ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పక్షాలు ఈ ఎన్నికను సవాల్ గా తీసుకొని ధీటైన అభ్యర్థి కోసం అన్వేషిస్తున్నాయి. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నందున ఈలోగా ప్రచారంలో దూసుకుపోయి గ్రాడ్యుయేట్ల మద్దతును కూడగట్టుకున్న వారికే అభ్యర్థిత్వం కట్టబెట్టాలనే ఆలోచనతో మూడు ప్రధాన పార్టీలు ఉన్నాయి. - కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికలు మూడు ప్రధాన పార్టీలకు సవాల్ గా మారనున్నాయి. ఇప్పటికే ఆశావాహులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కాంగ్రెస్ మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పోటీ చేసే అవకాశం ఇస్తుందా లేదా అనేది ఆసక్తిగా మారింది. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో బలమైన అభ్యర్థిని బరిలో నిలిపేందుకు వ్యూహరచన జరుగుతోంది. రాజకీయ పార్టీ లు టికెట్ ఇచ్చినా.. ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా బరిలోకి దిగేందుకు పలువురు ప్రయత్నం చేస్తున్నారు.ఈ క్రమంలోనే గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియలో పలువురు ఔత్సాహికులు నిమగ్నమాయ్యారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా పలువురు నేతలు, విద్యావంతులు, విద్యాసంస్థల అధినేతలు ఇప్పటికే రంగంలో ఉంటామని ప్రకటించి ఆ దిశగా సన్నాహాలు కూడా వేగవంతం చేస్తున్నారు.



## అంగన్‌వాడీలు దేశానికి ఆదర్శంగా నిలవాలి

**పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**

నూతన సిలబస్ విధానం ద్వారా అంగన్‌వాడీలో పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తూ విజయం సాధిస్తున్న తెలంగాణ అంగన్వాడీలు దేశంలోనే ఆదర్శ అంగన్‌వాడీలుగా నిలవాలని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మానకొండూరులో జరిగిన పోషణ ఆరోగ్య జాతరకు హాజరైన మంత్రి సీతక్క అనంతరం కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు, మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మాట్లాడారు.

5



4

'ప్రతి ఒక్కరినీ నేను కోరేదొక్కటే. మనసు మంచిగుంటే మంచి ఆలోచనలు వస్తాయి. సమాజానికి మంచి జరుగుతుంది. అందుకే ముందు మనసులో పేరుకుపోయిన మురికి కంపును తొలగించుకోండి. మానవ సేవ మాధవ సేవ అనే గాంధీ మాటలను ఆచరించండి. స్వచ్ఛత జీవన విధానంగా మార్చుకోండి' అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు.

## గంగులకు అందని ఆహ్వానం

**స్వచ్ఛతా హీ సేవాలో ప్రొటోకాల్ ఉల్లంఘన**

**ఇద్దరికి మెమో జారీ**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్‌లో సోమవారం జరిగిన అధికారిక కార్యక్రమానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆహ్వానం అందకపోవడం సంచలంగా మారింది. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం 35వ డివిజన్ సప్తగిరి కాలనీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం జరిగింది. కేంద్ర మంత్రి బండి సంజయ్, మేయర్, కలెక్టర్ పాల్గొన్న ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం అందలేదు. మేయర్ పార్టీకి చెందినవారే అయినా కూడా కమలాకర్‌కి ఆహ్వానం లేకపోవడం పట్ల బిఆర్ఎస్ వర్గాలు గుర్రుగా ఉన్నాయి. దీనిపై వివాదం రేగడంతో కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ దృష్టికి వెళ్లింది. ఈ క్రమంలో ఇద్దరు అధికారులకు మెమో జారీ చేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం పట్ల స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ కి ఆహ్వానం అందించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారని అదనపు కమిషనర్ సువార్త, అసిస్టెంట్ కమిషనర్ కే.వేణు మాధవ్‌కు నోటీసు జారీ చేశారు. 24 గంటల్లో జవాబు ఇవ్వాలని కోరారు.

# మా ప్రాణాలు తీశాకే... ప్రజల ఇండ్లపై దాడులకు వెళ్లండి






- హైడ్రా దాడులపై బీజేపీ సింగిల్ గానే ఉద్యమిస్తుంది
- కుటుంబ వారసత్వ పార్టీలంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్
- తమిళనాడులో తండ్రి సీఎం...కొడుకు డిప్యూటీ సీఎం
- కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకేసహా కుటుంబ పార్టీల్లో కార్యకర్తలకు ముఖ్య పదవులివ్వరా?
- కరీంనగర్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: అవినీతి, కుటుంబ రాజకీయాలు, వారసత్వం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడితే, మూసీ సుందరీకరణ పేరుతో రూ.లక్షన్నర కోట్ల అప్పు తెచ్చి అవినీతికి తెరదీస్తోందన్నారు. అయ్యప్ప సొసైటీ అక్రమాల కూల్చివేత పేరుతో హడావుడి చేసిన బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడితే.... ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు హైడ్రా కూల్చివేతల పేరుతో సంపన్నుల నుండి వసూళ్లు చేసే తంతుకు తెరదీశారని అన్నారు. హైడ్రా పేరుతో పేద, మధ్య తరగతి ప్రజల ఇండ్లను కూల్చివేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ విషయంలో బీజేపీ ప్రజలకు ఆయుధంగా మారబోతోందని, తమ ప్రాణాలను అడ్డు పెట్టి అయినా ప్రజల ఆస్తులను కాపాడతామన్నారు. తమ ప్రాణాలను తీసిన తరువాత పేదల ఇండ్లపైకి హైడ్రా దాడులు చేసుకోవాలన్నారు. హైడ్రా తీరును దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. ఈరోజు కరీంనగర్ లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ హైడ్రా దాడులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అవినీతి పై నిప్పులు చెరిగారు. తమిళనాడులో డీఎంకే కుటుంబ రాజకీయాలను సైతం తూర్పారపట్టారు. ఏమన్నారంటే. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవినీతితో కంపు కొడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడింది. ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరుతో మరో రూ.లక్షన్నర కోట్ల దోపిడీకి తెరదీసింది. జీతాలకే పైసల్లేక అల్లాడుతుంటే మూసీ ప్రక్షాళన పేరుతో అప్పు తెచ్చి దోచుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రజల చేతికి చిప్ప చేతికిచ్చి బిచ్చగాళ్లను చేసే పరిస్థితికి తీసుకొస్తున్నరు. చెరువులు, కుంటలను అక్రమించి సంపన్నులు నిర్మించిన భవనాలను హైడ్రా కూల్చివేస్తుందని భావించినం. కానీ పేద, మధ్య తరగతి ప్రజల ఇండ్లను కూల్చి వాళ్లకు నిలువ నీడలేకుండా చేస్తోంది. హైడ్రా తీరు చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కొరివితో తలగొక్కోంటుంది. ప్రభుత్వమే అన్ని అనుమతులిచ్చిన తరువాతే బ్యాంకు లోన్లు తీసుకుని ప్రజలు ఇండ్లు కట్టుకున్నారు. ఇప్పుడు ఆ ఇండ్లను కూల్చి నిలువ నీడలేకుండా చేస్తే ప్రజలు ఏమైపోవాలి? ఎట్లా బతకాలి? హైడ్రా తీరును చూసి దేశవ్యాప్తంగా జనం అసహ్యించుకుంటున్నారు.

ఇదేనా ఇందిరమ్మ పాలన అంటే... ప్రజలకు నిలువ నీడ లేకుండా చేయడమే ఇందిరమ్మ పాలనా?. పేదల గొంతు నొక్కడమే ఇందిరమ్మ పాలనా? 6 గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేయడమే ఇందిరమ్మ పాలనా? ఆనాడు బీఆర్ఎస్ పార్టీ అయ్యప్ప సొసైటీ కూల్చివేత పేరుతో పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడింది. ఇయాళ హైడ్రా పేరుతో కాంగ్రెస్ వసూళ్లకు తెరదీస్తోంది. సంపన్నుల నుండి వసూళ్లు చేస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నరు. ఇకనైనా ఇట్లాంటి రాక్షస, దుర్మార్గపు ఆలోచనలను మానుకోండి. మీ గుండె మీద చేయి వేసుకుని ఆలోచించండి. మీరు కట్టుకున్న ఇండ్లను మీ కళ్ల ముందే కూల్చివేస్తే ఏ విధంగా ఉంటుందో ఆలోచించండి. పేదల ఇండ్లను కూలిస్తానంటే ఒప్పుకోం. హైడ్రా దాడులను అడ్డుకుంటాం. ప్రజలకు బీజేపీ ఆయుధం కాబోతోంది. మా ప్రాణాలను అడ్డుపెట్టి అయనా సరే ప్రజల ఆస్తులను కాపాడుతాం. పేదల ఇండ్లను కూల్చాలంటే ముందు మా ప్రాణాలను తీసేయండి. ఆ తరువాత పేదల ఇండ్లపైకి వెళ్లండి. ఈ విషయంలో బీజేపీ సింగిల్ గానే ఉద్యమిస్తుంది. వారం రోజుల్లో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో యాక్షన్ ప్లాన్ ను ప్రకటించి అమలు చేయబోతున్నాం. కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే పార్టీలన్నీ కుటుంబ వారసత్వ పార్టీలే. తమిళనాడులో సీఎం స్టాలిన్ తన కొడుకును డిప్యూటీ సీఎం చేయడం సిగ్గు చేటు. ఆయా పార్టీల కార్యకర్తలారా... మీ పార్టీల్లో కష్టపడే నాయకులు, కార్యకర్తలకు ముఖ్యమైన పదవులు ఇవ్వరు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో వారసత్వ రాజకీయాల పరంపర కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ లో నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ... ఇలా వారసత్వ రాజకీయాలే నడుస్తున్నయ్. గాంధీ పేరు పెట్టుకుని ఆయన ఆలోచనలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. గాంధీ బతికుంటే వీళ్లను చూసి ఎంతో బాధపడేవారు. కుటుంబ పార్టీలను బొందపెట్టండి అన్నారు.

# భవానీ దీక్ష స్వీకరించిన బండి సంజయ్







కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ఉదయం కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయంలో 'భవానీ దీక్ష' చేపట్టారు. ఆయనతోపాటు వందలాది మంది బీజేపీ కార్యకర్తలు, నాయకులు భవానీ దీక్ష చేపట్టారు. ఈరోజు నుండి విజయదశమి వరకు బండి సంజయ్ రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటారు. సామాన్య భక్తుడివలే మహాశక్తి అమ్మవారి సన్నిధిలోనే ఎక్కువ సమయం గడపుతూ అమ్మవారిని సేవిస్తారు. బండి సంజయ్ భవానీ దీక్ష చేపట్టడం 14వసారి. మహాశక్తి అమ్మవార్ల ఆలయ ప్రతిష్టాత్మక మహెూత్సవం సందర్భంగా 2011లో తొలిసారిగా బండి సంజయ్ 'భవానీ దీక్ష' చేపట్టారు. ఆనాడుతో ఆయనతోపాటు మరో ఐదారుగురు మాత్రమే ఆనాడు దీక్ష చేపట్టారు. అధ్యాత్మకంగా హిందువులందరినీ ఏకతాటిపైకి తీసుకురావాలని, పేద, ధనిక అనే తేడా లేకుండా అందరూ భవానీ దీక్ష చేపట్టాలనే ఉద్దేశంతో బండి సంజయ్ ప్రోత్సహిస్తున్నారు.

ఖర్చుతో పనిలేకుండా, భవానీ దీక్ష చేపట్టాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవార్ల ఆలయంలోనే అన్ని ఏర్పాట్లు చేశారు. భవానీ దీక్ష చేపట్టే భక్తులందరికీ దేవాలయంలో చేపట్టే అన్ని రకాల పూజలు, సేవలు ఉచితంగా అందుబాటులో ఉంచారు. భగవంతుడికి భక్తులందరూ సమానమేనని చాటి చెప్పేందుకు ఎలాంటి రుసుం లేకుండా ఉచితంగా అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకున్నారు.

బండి సంజయ్ ప్రోత్సహంవల్ల నేడు కరీంనగర్ లో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏటా వేలాది మంది భక్తులు 'భవానీ దీక్ష' చేపడుతున్నారు. ఎంపీగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ అంచెలంచెలుగా ఎదుగుతున్నప్పటికీ భవానీ దీక్షను మాత్రం క్రమం తప్పకుండా కొనసాగిస్తూనే ఉన్నారు. బండి సంజయ్ నిత్యం బిజీగా ఉన్నప్పటికీ ఈ 11 రోజులు మాత్రం భవానీ దీక్ష చేస్తున్న భక్తులతో మమేకమై ఆలయంలోనే అమ్మవారిని సేవిస్తూ నిత్య పూజలు చేయనున్నారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
కరీంనగర్

FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE

క్యాష్ లెస్

నగదురహిత వైద్య సేవలు

సింగరేణి
ఉద్యోగులకు రిటైర్డ్ వారికి

హెల్త్ ఇన్సూరెన్స్
అన్ని రకాల ఇన్సూరెన్స్ హోల్డర్స్

Helpline :
9985 104 108

కరీంనగర్
సివిల్ హాస్పిటల్ ప్రక్కన

## 13 సంవత్సరాలుగా రక్తదానం చేస్తున్న గాలిపెల్లి కుమార్




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: గత 13 సంవత్సరాలుగా రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటున్నా బ్లడ్ డోనార్ , బ్లడ్ మోటివేటర్ సామాజిక వేత్త గాలిపేల్లి కుమార్ బొమ్మకల్ గ్రామం , కరీంనగర్ మండలం , కరీంనగర్ జిల్లా కు చెందిన గాలిపేల్లి అంజమ్మ – దుర్గయ్య దంపతుల ఏకైక కుమారుడు . గాలిపల్లి కుమార్ 10 వ తరగతి నుండి సామాజిక సేవ చేస్తూ ఇప్పాటి వరకు 51 సార్లు రక్తదానం చేయడం జరిగింది. గత 13 సంవత్సరాలుగా రక్తదాన చైతన్య కార్యక్రమాలు చేసుకుంటూ ఇప్పటి వరకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వాట్సప్ , ఫేస్బుక్ , ట్విట్టర్ , ఇంస్టాగ్రామ్ ఇలాంటి సామాజిక మాధ్యమాల ద్వారా 10,000 మందికి పైగా రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది.

## విద్యార్థి సమస్యలపె అవగాహన ఉన్న వారిని ఎమ్మెల్సీగా ఎన్నుకుందాం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: నిరుద్యోగ విద్యార్థి సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యల పట్ల అవగాహన ఉండి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే నీతి నిజాయితీ స్వార్థం లేని వారినే పట్టభద్రుల ఎన్నికలలో ఎమ్మెల్సీగా గెలిపిద్దాం అని ఈరోజు నగరంలోని జ్యోతి నగర్ లో గల పార్కులో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కే శి పెద్ది శ్రీధర్ రాజు పట్టభద్రుల సంక్షేమ సంఘం నాయకులు జక్కుల మధు అన్నారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పట్టభద్రులు విధిగా కర్తవ్యం గా ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు అది మన బాధ్యత అని తెలిపారు కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి సత్యనారాయణ మధుసూదన్ గౌడ్ రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వింధ్యవ్యాలీలో బతుకమ్మ సంబరాలు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: స్థానిక మెహర్ నగర్ లోని వింధ్యవాలీ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నయన మనోహరంగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు తల్లిదండ్రులు ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేశారు. సాంప్రదాయక దుస్తులు ధరించి బతుకమ్మలతో ఉత్సవాలకు స్వాగతం పలికిన విధానం అందరిని ఆకట్టుకుంది. ఈ ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశరావు ప్రారంభించి మాట్లాడారు. బాల్య దశ నుండే చదువుతోపాటు మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలను అందివ్వడంలో ఇలాంటి పండుగలు పాత్ర ప్రముఖమైనది అన్నారు.

# మీ మనసులోని మలినాన్ని క్లీన్ చేసుకోండి





- 'స్వచ్ఛత'ను జీవన విధానంగా మార్చుకోండి
- మహాత్ముడి ఆలోచనలను అమలులో భాగమే "స్వచ్ఛతా హీ సేవా"
- ప్రపంచమంతా చర్చ జరిగేలా మోదీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాల అమలు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- కరీంనగర్ అభివృద్ధిలో కేంద్ర మంత్రి కొండంత అండగా ఉందన్న నగర మేయర్ సునీల్ రావు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: "ప్రతి ఒక్కరినీ నేను కోరేదొక్కటే. మనసు మంచిగుంటే మంచి ఆలోచనలు వస్తాయి. సమాజానికి మంచి జరుగుతుంది. అందుకే ముందు మనసులో పేరుకుపోయిన మురికి కంపును తొలగించుకోండి. మానవ సేవ మాధవ సేవ అనే గాంధీ మాటలను ఆచరించండి. స్వచ్ఛత జీవన విధానంగా మార్చుకోండి."అంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. స్వచ్ఛత విషయంలో కరీంనగర్ శానిటేషన్ సిబ్బంది చేస్తున్న క్రుషి మరువలేనిదన్నారు. సఫాయి కార్మికుల క్రుషి వల్లే శానిటేషన్ విషయంలో కరీంనగర్ కు జాతీయ స్థాయిలో మంచి పేరొచ్చిందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. అందులో భాగంగానే స్మార్ట్ సిటీ మిషన్ నిధులను మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే మ్యాచింగ్ గ్రాంట్ ను విడుదల చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్నికల తరువాత కూడా రాజకీయాలకే పరిమితమైతే ప్రజలు నష్టపోతారని అన్నారు.

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలో ఏర్పాటు చేసిన 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో కేంద్ర మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్ పేయి, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి సప్తగిరి కాలనీలో బండి చీపురుపట్టి ఊడ్చారు. పారపట్టి చెత్తను ఏరివేశారు. మురికి ప్రదేశాన్ని శుభ్రం చేసి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బందికి హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే...

స్వచ్ఛభారత్ మిషన్ ను ప్రారంభించి 10 ఏళ్లు. మన ఇంటితోపాటు మన పరిసరాలు బాగుంటేనే సమాజం బాగుంటుందన్నదే మహాత్మాగాంధీ ఆలోచన. స్వచ్ఛత, పరిశుభ్రతను ఓ జీవన విధానంగా మార్చుకోవాలనే మహాత్ముడి ఆలోచనలు, ఆశయాలకు ప్రతిరూపంగా మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారు 2014లో 'స్వచ్ఛ భారత్ మిషన్' ను ప్రారంభించారు. 10 ఏళ్లు పూర్తి కాబోతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 'స్వచ్ఛభారత్ దివస్'ను జరుపుకుంటున్నాం. అందులో భాగంగానే 'స్వచ్ఛతా హీ సేవ 2024'పేరిట అనేక సేవా కార్యక్రమాలను ఇక్కడ నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. ఆశించిన ఫలితాలు వస్తాయి. అట్లాకాకుండా ఎన్నికల తరువాత కూడా రాజకీయాలు చేస్తే నష్టపోయేది మనకు ఓటేసిన ప్రజలేననే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కరీంనగర్ అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోంది. స్మార్ట్ సిటీ గడువు ముగిసినప్పటికీ ఇంకా పనులు కొనసాగుతున్న ద్రుష్ట్యా గడువును పొడిగించి మరిన్ని నిధులు మంజూరు చేసినం. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే మ్యాచింగ్ గ్రాంట్ నిధులను విడుదల చేయాలని కోరుతున్నా.

అంతకుముందు మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.... కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కొండంత అండగా ఉన్నారని చెప్పారు. కేంద్రం సహకారంతోన స్మార్ట్ సిటీ నిధులొచ్చాయని, కరీంనగర్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. బండి సంజయ్ ఆధ్వర్యంలోనే మిగిలిన పనులన్నీ పూర్తి కావాలని, కరీంనగర్ అన్ని విధాలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# కోడెలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో భక్తులు ప్రత్యేక అనుబంధంతో ఎక్కడెక్కడ నుంచో వేములవాడకు వచ్చి తమ ఆకాంక్షలు తీరాలని రాజన్నకు కోడె కడతారు...దప్రతి నిత్యం భక్తుల కోలాహలంతో స్వామి,అమ్మ వార్ల దర్శనం తో పాటు కోడె మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది..దేశంలో ఎక్కడ లేని విధంగా కోడె మొక్కులు చెల్లించే ఆచారం వేములవాడ రాజన్న అలయంలో ఉంది.. అర్హులైన పేద రైతులకు రెండో విడిత పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరువతో అర్హులైన పేద రైతులకు కోడెలను అందిస్తున్నాం. గతంలో నేను దేవస్థాన ఛైర్మెన్ గా ఉన్నా సమయంలో కోడెలను పంపిణీ చేసాం. గత మూడు నెలల క్రితం సుమారు 1600 పై చిలుకు కోడెలను పంపిణీ



చేసాం. రాజన్న ప్రసాదంగా కోడెలను భావించాలి..దగోశాల నుంచి పంపిణీ చేసే కోడెలు, ఆవులు ఇతరత్రా పనులకు వినియోగించుకోకుండా అర్హులకు మాత్రమే అందేలా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి వారి ద్వారా లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించడం జరిగింది. కోడెలను పొందిన రైతులు వీటిని జాగ్రత్తగా దైవ రూపంగా భావించి చూసుకోవాలి, వీటిని ఇతరులకు విక్రయించడానికి వీలు లేదని, సొంత వ్యవసాయానికి మాత్రమే వినియోగించుకోవాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు.. రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసాం. రాష్ట్ర ప్రభుత్వం ఆలయానికి గత బడ్జెట్ లో 50 కోట్లు కేటాయించింది ఆకాంక్షించారు.

# పోషణ ఆరోగ్య జాతర.. స్పెషల్ అట్రాక్షన్ గా సీతక్క, పొన్నం





- మహిళల ఆరోగ్యం చాలా ముఖ్యం
- గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు తీసుకోవాలి
- మంత్రి పొన్నం సూచనలు
- స్త్రీ, శిషు సంక్షేమమే మా లక్ష్యం
- మంత్రి సీతక్క కామెంట్లు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మానకొండూరు బాలికల ఉన్నత పాఠశాలలో గ్రామ ఆరోగ్య పారిశుధ్య పోషణ దినోత్సవం సందర్భంగా పోషణ ఆరోగ్య జాతర కార్యక్రమం. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్. కార్యక్రమంలో పాల్గొన్న మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకటి కరుణ , డైరెక్టర్ క్రాంతి వెస్లి , మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బంద్రు శోభారాణి ,కలెక్టర్ ప్రమేల సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ , మునస్పిపల్ కమిషనర్ ఛాహత్ భాజ్ పెయ్. పోషణ ఆరోగ్య జాతర సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించిన మంత్రులు సీతక్క , పొన్నం ప్రభాకర్ స్టాల్ లలో పిల్లల పోషణ కు సంబంధించిన ఆహార పదార్థాలను రుచి చూసిన మంత్రులు ,అధికారులు. అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరం పరిశీలన మంత్రి పొన్నం ప్రభాకర్,రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ పోషణ ఆరోగ్య జాతర కరీంనగర్ జిల్లా మానకొండూరు లో ప్రారంభించుకున్నం. తల్లులకు తల్లుల , బిడ్డల సంరక్షణ చెప్పల్సి వస్తుంది. గర్భిణీ గా ఉన్నప్పుడు జగ్రత్తకుంతీసుకుంటే పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు. వారు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల రక్త హీనత ఇతర లోపాలు వస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం పక్షాన సీతక్క మంత్రి గా తెలంగాణ లో రక్త హీనత ఎవరు ఉండకూడదని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వమే కాదు ప్రజలు సహకరించాలి. పిల్లలు ,తల్లి బిడ్డ ,ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం పోషణ ఆరోగ్య జాతర కార్యక్రమం ప్రారంభించింది. మనం పాలను ఉత్పత్తి చేస్తున్నాం..కానీ మనం వాడుకోకుండ బయట నుండి తెచ్చుకుంటున్నం. హుస్నాబాద్ లో ప్రతి ఇంటా పాల ఉత్పత్తి జరుగుతుంది. అవసరం ఉన్నన్ని వాడుకొని డైరీ కి ఇస్తారు. పాడి పంటలతో పాటు పశు పోషణ ముఖ్యమైంది.. పిల్లలు ,గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు జాండిస్ ,విటమిన్ డి లేదు, బీ 12 లేదని లోపాలున్నాయని మళ్ళీ ఆస్పత్రులకు వెళ్తారు.. గ్రామీణ పరంగా అంగన్ వాడీ, %ఖఅఎ%, ఆశ లు అంత ప్రజలకు అవగాహన కల్పించాలి. బలమైన బిడ్డలను ఈ తెలంగాణ కు అందించాలి.

మంత్రి సీతక్క గారు రాత్రి పగలు లేకుండా కార్యక్రమాలకు చేస్తున్నారు. అధికారులు మా డ్యూటీ అయిపోయిందా ,అని చెప్పినమా కాకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలి. గర్భిణీ స్త్రీ ఆరోగ్యానికి ,పోషణ కి అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మీ ఆరోగ్యానికి సంబంధించి ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలి. నూతన సిలబస్ విధానం ద్వారా అంగన్వాడిలో పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తూ విజయం సాధిస్తున్న తెలంగాణ అంగన్వాడీలు దేశంలోనే ఆదర్శ అంగన్వాడీలుగా నిలవాలని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మానకొండూరులో జరిగిన పోషణ ఆరోగ్య జాతరకు హాజరైన మంత్రి సీతక్క అనంతరం కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు, మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మానకొండూరులో నిర్వహించిన పోషణ ఆరోగ్య జాతరకు చక్కటి ఆదరణ వచ్చిందని, రాష్ట్రంలోని అన్నిచోట్ల పోషణ ఆరోగ్య జాతకాలు నిర్వహించాలని సూచించారు. కలెక్టర్లు, ఇతర అధికారులు ప్రతి వారంలో 2-3 రోజులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలని అన్నారు. అమ్మ మాట - అంగన్ వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలు ముందున్నాయని తెలిపారు. పిల్లలంతా అంగన్వాడీలకు వచ్చేలాగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీలో అధునాతన సిలబస్ కూడిన విద్యతోపాటు నాణ్యమైన ఫుడ్ అందిస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అంగన్వాడి టీచర్లు అధునాతన బోధనా పద్ధతులను అవలంబించాలని అన్నారు. వయోవృద్ధుల ఆశ్రమాల్లో పనిచేస్తున్న వార్డెన్ లో తల్లిలాగా వృద్ధులను ఆదరించాలని అన్నారు. పిల్లల పట్ల ఎలాంటి ప్రేమ చూపుతామో వృద్ధుల పట్ల అలాగే ప్రవర్తించాలని సూచించారు. తెలిపారు. దివ్యాంగుల పిల్లల పట్ల ఆశ్రమ పాఠశాలల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.దగర్భిణీలకు నాణ్యమైన భోజనం అందించడంలో రాజీ పడొద్దని అన్నారు. సమయం ప్రకారం అంగన్వాడీల్లో పిల్లల ఎత్తులు, బరువులు తూచాలని, బరువు తక్కువ ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీలకు నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని, కల్తీ సరుకులు పంపిణీ చేసినా, నాణ్యత కొరవడినా కాంట్రాక్టర్ల అనుమతులు వెంటనే రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించాలన్నారు.

# కమీషన్లు ఇస్తేనే బిల్లుల చెల్లింపు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు అక్కౌంట్స్ అధికారులు చుక్కలు చూపెడుతున్నారని.. కమీషన్లు ఇచ్చిన వారికే బిల్లులు చెల్లిస్తున్నారని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారుల తీరుపై మండిపడ్డారు. వినీతి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హరిశంకఱ్ హెచ్చరించారు. కౌంట్స్ అధికారులు పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ చిన్నచిన్న కాంట్రాక్టర్లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన వాపోయారు. పండగల వేళ చిన్నచిన్న కాంట్రాక్టర్లకు ప్రతి పండుగకు చెల్లించాల్సి ఉండగా ఈ సంవత్సరం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. కమిషన్లు ఇచ్చిన వారికి మున్సిపల్ దగ్గర డబ్బులు ఉంటాయని... ఇవ్వని వారికి మునిసిపల్ లో డబ్బులు



ఉండవని ఆయన ఎద్దేవా చేశారు.

## సాక్ష్యాలతో నిరూపిస్తా...

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరీంనగర్ నగర పాలక సంస్థ అకౌంట్స్ సెక్షన్ లో అధికారుల చేతివాటం మొదలైందని హరిశంకర్ స్పష్టం చేశారు. ఇందుకు తన వద్ద సాక్ష్యాధారాలు కూడా ఉన్నాయన్నారు. కమీషనర్ బాధ్యతలు తీసుకునే వరకు 15 కోట్ల 50 లక్షల రూపాయలు కాంట్రాక్టర్లకు పేమెంట్ చేశారని. 10శాతం కమీషన్ ఇచ్చిన వారికి ఇంత... 15 శాతం కమీషన్ ఇచ్చిన వారికి ఇంత అంటూ చెల్లింపులు జరిగాయని హరిశంకర్ వారికే పేమెంట్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కమీషన్ ఇవ్వని కాంట్రాక్టర్ ను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కరీంనగర్ నగర సంవత్సరాలుగా పెట్టుబడి పెట్టి పనులు చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు కమీషన్ డబ్బులు ఎక్కడి నుండి తేవాలంటూ ఆవేదన చెందుతున్నా అధికారులు మాత్రం కనికరించడం లేదని ఆయన విమర్శించారు.

# డ్రైనేజీ నిర్మాణంకు భూమిపూజ చేసిన మేయర్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** శివారు, విలీన గ్రామల డివిజన్ లతో పాటు నగరం నడిమధ్యలో ఉన్న డివిజన్లకు సమానంగా నిధులను కేటాయించి నగరాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తున్నట్లు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో బాగంగా సోమవారం రోజు 12 వ డివిజన్ లో పర్యటించారు. శాంతినగర్ ఏరియాలోని భగత్ నగర్ రోడ్డు నెంబర్ 7,8,10 కాలనీల్లో కార్పోరేటర్ తోట రాములుతో కలిసి సీసీ రోడ్డు, డ్రైనేజీ, నిర్మాణం పనులకు భూమీ పూజ చేశారు. చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలాగే కరీంనగర్ నగరపాలక సంస్థ లో అభివృద్ధి నిరంతరంగా కొనసాగాలంటే నూతన ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా 100 కోట్ల నిధులు నేరుగా నగరపాలక సంస్థ కు విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వం నగరపాలక సంస్థ కు పెద్ద ఎత్తున నిధులను విడుదల చేయడంతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు.

## జిల్లాలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కురుమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మీస భీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. భీరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్.. భీరయ్య కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్.. ఇటీవల ఇంట్లో జారిపడి, గాయపడ్డ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి గారిని వారి నివాసంలో పరామర్శించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు..భాస్కర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఇటీవల మరణించిన కరీంనగర్ సిటీ కాంగ్రెస్ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ లింగంపల్లి బాబు గారి తల్లి లింగంపల్లి మల్లమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్..అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆకాంక్షించారు.


## సమాజానికి దిక్సూచి పట్టభద్రులు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: సమాజంలోని పట్టభద్రులు, మేధావులు సమాజ దిశను నిర్దేశిస్తారని, వారి అడుగుజాడలలోనే ఇతరులు ప్రయాణం చేస్తారని, అలాంటి పట్టభద్రులు రానున్న పట్టపద్రుల ఎన్నికల కై తమ ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా బిజెపి సీనియర్ నాయకులు పి సుగుణాకర్ రావు గారు పట్టబద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు ఉదయం 9 గంటలకు కరీంనగర్ జ్యోతి నగర్ లో గల %వీ% ఫంక్షన్ హాల్లో కరీంనగర్ లోని పుర ప్రముఖులను పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసే కార్యక్రమంలో మాట్లాడారు. మన రాజ్యాంగ నిపుణులు సమాజంలోని మేధావులను కూడా పరిపాలనలో భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో శాసనమండలి రాజ్యసభను ఏర్పాటు చేసినారని వాటి లక్ష్యాలను తాను తప్పకుండా నెరవేస్తానని తెలిపారు. ఈరోజు నుండి నవంబర్ 6వ తేదీ వరకు నవంబర్ 2021 కంటే ముందు పట్టబద్రులైన వారు తమ ఓటును తప్పక నమోదు చేసుకొని తమ వానిని వినిపించే వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు హరికిషన్, రవీందర్, శంకర్, ప్రముఖ న్యాయవాదులు ఏగిన శ్రీనివాస్, రఘునందన్ రావు, బొడ్ల శ్రీనివాస్, రాజ్ కుమార్, శ్రావణ్, ఇంజనీర్లు రవీందర్, వెంకటేష్, వ్యాపార వర్గ ప్రముఖులు, బిజెపి నాయకులు దుర్గ మారుతి, పెంచాల మురహరి రావు, శ్రీనివాస్, భార్గవ్, పరమేశ్వర్ ఇతర పెద్దలు పాల్గొన్నారు.

# గెలుపు గుర్రాలకై అన్వేషణ...

- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లో పోటాపోటీ...
- దూకుడు పెంచిన ఇండిపెండెంట్లు...
- మొదలైన గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు..




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. మార్చి నెలాఖరుతో ఎమ్మెల్సీ పదవీకాలం ముగియనుండగా.. నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ సోమవారం నుంచి మొదలైంది. దీంతో ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఔత్సాహికులు ఇప్పటికే రంగంలోకి దిగి నాలుగు ఉమ్మడి జిల్లాల్లో తమ ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పక్షాలు ఈ ఎన్నికను సవాల్ గా తీసుకొని ధీటైన అభ్యర్థి కోసం అన్వేషిస్తున్నాయి. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నందున ఈలోగా ప్రచారంలో దూసుకుపోయి గ్రాడ్యుయేట్ల మద్దతును కూడగట్టుకున్న వారికే అభ్యర్థిత్వం కట్టబెట్టాలనే ఆలోచనతో మూడు ప్రధాన పార్టీలు ఉన్నాయి.

త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికలు మూడు ప్రధాన పార్టీలకు సవాల్ గా మారనున్నాయి. ఇప్పటికే ఆశావాహులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కాంగ్రెస్ మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పోటీ చేసే అవకాశం ఇస్తుందా లేదా అనేది ఆసక్తిగా మారింది. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో బలమైన అభ్యర్థిని బరిలో నిలిపేందుకు వ్యూహరచన జరుగుతోంది. రాజకీయ పార్టీ లు టికెట్ ఇచ్చినా..ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా బరిలోకి దిగేందుకు పలువురు ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియలో పలువురు ఔత్సాహికులు నిమగ్నమాయ్యారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా పలువురు నేతల రంగంలో ఉంటామని ప్రకటించి ఆ దిశగా సన్నాహాలు కూడా వేగవంతం చేస్తున్నారు.

### కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకం...

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికను అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారనున్నది. గతంలో ఈ ఎన్నిక జరిగిన సమయంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు అభ్యర్థిని అధికారికంగా ప్రకటించకపోవడం... కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నేత జీవన్ రెడ్డి బరిలోకి దిగి గట్టిపోటీనిచ్చి సునాయాస విజయాన్నిసాధించారు. అయితే మరోసారి జీవన్ రెడ్డి పోటీ చేసే అవకాశాలు అంతగా లేకపోవడంతో పొన్నం ప్రభాకర్ సూచనలే ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం విషయంలో కీలకం కానున్నాయని తెలుస్తోంది.

### విజయంపై బీజేపీ ధీమా...

భారతీయ జనతా పార్టీ నాయకత్వం కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంపై గట్టి ధీమాతోనే ఉన్నది. గతంలో కంటే పార్టీ బలం ఇటీవలి కాలంలో గణనీయంగా పుంజుకోవడంతో ఈసారి బలమైన అభ్యర్థికి టిక్కెట్ ఇచ్చి గెలుపించుకోవాలని వ్యూహరచన చేస్తున్నది.

### బీఆర్ఎస్ లో ఈసారైనా తేలుస్తారా...?

గత ఎన్నిక సమయంలో పార్టీ అధికారంలో ఉన్నా కూడా చివరి నిముషం వరకు అభ్యర్థిని అధికారికంగా ప్రకటించలేదు. తీరా వారం ముందు ప్రకటించినా ఫలితం లేకుండాపోయింది. అయితే ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికను బీఆర్ఎస్ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ తనకు అభ్యర్థిత్వం ఖరారైందని ప్రచారం చేసుకుంటున్నా అధికారిక ప్రకటన ఇంకా రాకపోవడంతో మరికొందరు నేతలు కూడా తమకూ అవకాశాలు ఉన్నాయంటూ తెరపైకి వస్తున్నారు. పార్టీ నుంచి అభ్యర్థిని నిలుపుతారా.. విజయావకాశాలు ఉన్న వారికే పార్టీ నుంచి మద్దతు ప్రకటిస్తారా అన్నది కూడా బీఆర్ఎస్ నుంచి స్పష్టంగా తెలియడం లేదు. అయితే ఔత్సాహిక నేతలు మాత్రం ఇప్పటికే తమ వంతు ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ విజయావకాశాలను మెరుగుపరుచుకునేందుకు ఉత్సాహపడుతున్నారు.

### రంగంలోకి విద్యాసంస్థల అధినేతలు...

ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాలను బరిలోకి నిలిపేందుకు ఒకవైపు పావులు కదుపుతుంటే ప్రముఖ విద్యా సంస్థల అధినేతలు కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమితాసక్తిని ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికి నాలుగు ఉమ్మడి జిల్లాలను చుట్టి వచ్చారు. గ్రాడ్యుయేట్లతో సమావేశాలు ముమ్మరంగా సాగుతున్నాయి. తాజాగా ఓటరు నమోదుపైనా దృష్టి సారించారు. తమ సంస్థల ఉద్యోగులు, ఉపాధ్యాయుల పరిచయాలు, సన్నిహితుల, బంధువుల ద్వారా కూడా కొత్త ఓటర్ల నమోదుకు కసరత్తు చేస్తూ విజయంపై గట్టి ధీమాను ప్రదర్శిస్తున్నారు. ఎవరికి వారు తమకే విజయావకాశాలు అధికంగా ఉన్నాయనే భావనతో ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు. అదే సమయంలో రాజకీయ పార్టీల మద్దతును దక్కించుకునేందుకు కూడా లోలోన ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కారణంగానే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన పార్టీ అభ్యర్థుల తో పాటు.. ఇండిపెండెంట్ అభ్యర్థుల సంఖ్య కూడా అధికంగా ఉండటం ఖాయమని తెలుస్తోంది..

# ప్రజా గొంతుకగా నిలుస్తా



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: నూతనంగా ఎమ్మెల్సీ గా నియామకమై కరీంనగర్ కు తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం కు ఘనంగా పౌర సన్మానం జరిగింది. సోమవారం కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా, విద్యార్థి, ఉద్యోగ,ఉపధ్యాయ సంఘాల నాయకులు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే ప్రజాస్వామిక వాతావరణం నెలకొంటుందని, తాను ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తప్పిదాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధిపతి నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంగం నరహరి జగ్గారెడ్డి, గోపాల్ రెడ్డి, జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదులో దూసుకుపోతున్న చిగురుమామిడి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఈరోజు మండల కేంద్రము లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత ఇరవై రోజులుగా మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్ని బూత్ లలో విస్తృతంగా కొనసాగుతుంది.ప్రతి బూత్ లో 200 సభ్యత్వం చేయాలని జాతీయ పార్టీ పిలుపునిచ్చింది.మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ గారికి మెజార్టీ ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మండలంలో నరేంద్ర మోదీ గారికి,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ గారికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.


జన హృదయ నేతకు
జన్మదిన శుభాకాంక్షలు
జనంలో నుండి వచ్చిన జననేత, జనం మెచ్చిన యువనాయకుడు
శ్రీ కొత్త జయపాల్ రెడ్డి మైత్రి గ్రూప్స్ చైర్మన్ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
కొత్త జయపాల్ అన్న మిత్రమండలి
కరీంనగర్ జిల్లా